# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

సోమవారం 19, జనవరి 2026




బెజ్జూర్, జనవరి 18, ప్రభాతవార్త:

బెజ్జూర్ మండలంలోని గిరిజన గ్రామాలు ఎన్ని సంవత్సరాలైనా తారు రోడ్లు, ఒర్రెలపై వంతెనలకు నోచుకోవడం లేదు. సుశ్మీర్, గెర్రెగూడెం, సోమిని, పాతసోమిని, చింతలపల్లి, ఇప్పలగూడ, బండలగూడ, మొగవెల్లి, నాగెపెల్లి తదితర గ్రామాలకు వర్షాకాలం వచ్చిందంటే ప్రతి సంవత్సరం కష్టాలు మొదలవుతాయి.మండల కేంద్రానికి ఆయా గ్రామాల ప్రజలు రావాలంటే రెండు ఒర్రెలను దాటి రావాల్సి ఉంటుంది.వర్షాకాలం ఒర్రెలు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ఆయా గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితులు ఎదురైనట్లైతే ప్రాణాలు అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన దుస్థితి నెలకొంటుంది...

## ప్రజా ప్రభుత్వంలోనైనా

# గిరిజనుల కష్టాలు తీరేనా..?



ఎడ్లబండిపై ఒర్రె దాటుతున్న గర్భిణీ (ఫైల్)



ఆటోలో ఎక్కుతున్న గర్భిణి మహిళ (ఫైల్)

- ✶ తారు రోడ్డు లేదు.. వంతెనలు లేవు
- ✶ ఉచిత బస్సు సౌకర్యం కొన్ని నెలలకే పరిమితం
- ✶ తరాలు మారినా తీరని గిరిజనుల కష్టాలు
- ✶ ఈ ప్రభుత్వంలోనైనా తమ కష్టాలు తీరుతాయేమో ననే ఆశ..
- ✶ ఇది ప్రభుత్వాల పట్టింపులేని తనమో..! పాలకుల నిర్లక్ష్యమో..!!

ప్రతి సంవత్సరం వర్షాకాలం దాటిన తర్వాత మొగవెల్లి వరకు ఆర్టీసీ యాజమాన్యం బస్సులను నడుపుతోంది. ఈ కొన్ని నెలల బస్సు ప్రయాణంతో ఆయా ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలు సంతృప్తి చెందడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది. కానీ ఈ ఉచిత బస్సు ప్రయాణం తమకు కొన్ని నెలలు మాత్రమే ఉపయోగకారిగా ఉంటోందని వర్షాకాలంలో తమ బ్రతుకులు ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా మారాయని వారు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉంటే వర్షాకాలంలో గర్భిణీ స్త్రీలు బాలింతల పరిస్థితి ఎలా ఉంటుందో మిగతా 2లో..

# కొడుకును చంపి తండ్రి ఆత్మహత్య

## ఆర్థిక ఇబ్బందులే ఇద్దరి ఉసురు తీసింది



జన్నారం, జనవరి 18, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రాంపూర్ గ్రామంలో కొడుకుని చంపి తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఒక విషాదకర సంఘటన చోటు చేసుకుంది. జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం రాంపూర్ గ్రామానికి చెందిన పాలగాని భూమయ్య (45) తన ఆర్థిక ఇబ్బందులకు తోడు కొడుకు అనారోగ్యంతో మనస్థాపం చెంది తన కొడుకు కార్తిక్ (10)ను కత్తితో గొంతు కోసి అనంతరం అదే కత్తితో తన గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన పాలగాని భూమయ్య కు భార్య స్వరూప, ఇద్దరు కూతుళ్లు వర్శిత, లాస్య, కుమారుడు కార్తీక్ ఉన్నారు. భూమయ్య వృత్తి రీత్యా ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కానీ కుమారుడు కార్తీక్ పుట్టుకతో అంగవైకల్యంతో (వికలాంగుడు, మూగ మరియు చెవుడు) జన్మించాడు. అలాగే భూమయ్య కూడా గత రెండు సంవత్సరాలుగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఇటు తన ఆరోగ్యం, అంగవైకల్యంతో ఉన్న కుమారుడిని చూసుకోవడం భారంగా భావించి, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల వల్ల మానసిక ఒత్తిడికి గురయ్యారు. ఆదివారం భార్య స్వరూప పొలం పనికి వెళ్లడంతో ఇంట్లో ఇద్దరు కూతుళ్లు, కుమారుడు, తన తల్లి మాత్రమే ఉన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో తన కుమారుడి గొంతు కోసి అదే కత్తితో తన గొంతు మిగతా 2లో..

# మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

★ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్



కాగజ్‌నగర్ రూరల్, జనవరి 18, ప్రభాతవార్త

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సోమవారం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ పోలీసు అధికారులకు ఆదేశించారు. ఆదివారం వాంకిడి, కాగజ్‌నగర్ మండల పరిధిలో ఎస్పీ పర్యటించారు. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తుకు సంబంధించిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి పోలీస్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మంత్రి పర్యటనను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్, వాంకిడి సీఐ సత్యనారాయణ, కాగజ్‌నగర్ సీఐ ప్రేమ్ కుమార్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు ఉన్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు

## ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్థులు



హాజీపూర్, జనవరి 18, ప్రభాతవార్త

హాజీపూర్ మండలంలోని రాపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమికి చెందిన మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఒక ప్రైవేట్ బెడ్ కంపెనీకి తరలిస్తున్న ట్రాక్టర్లను గ్రామస్థులు ఆదివారం అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన ఓ గుట్టలోని మట్టిని అనధికారికంగా తరలిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో గ్రామస్థులు, వార్డు సభ్యులు కలిసి ట్రాక్టర్లను నిలిపివేశారు. ఈ విషయమై సర్పంచ్‌ను సంప్రదించేందుకు వార్డు సభ్యులు ఫోన్ చేయగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదని తెలిపారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

## కొడుకును చంపి తండ్రి ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

కోసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడి పెద్ద కుమార్తె వర్ష ఈ ఘటనను గమనించి తల్లికి సమాచారం అందించింది. భార్య స్వరూప ఇంటికి వచ్చి చూడగా ఇద్దరూ రక్తపు మడుగులో మరణించి ఉన్నారు. తన భర్త అనారోగ్యం, అలాగే కుటుంబ పరిస్థితుల వల్లే ఈ దారుణానికి ఒడిగట్టారని, కావున ఈ ఘటనపై తగు చట్టపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని భార్య స్వరూప దరఖాస్తు ఇచ్చారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలింపు

(మొదటిపేజీ తరువాయి)

వార్డు సభ్యులు మామిడి రమేష్, అనే భాగ్య, రామగి సంతోష్, కారీదు శ్రావణ్, అనే స్వాతి మాట్లాడుతూ... సర్పంచ్ బంధువులకు చెందిన ట్రాక్టర్ల ద్వారానే గ్రామానికి చెందిన మట్టిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం నిర్వహించిన పాలకవర్గ జనరల్ బాడీ సమావేశంలో గ్రామ మట్టిని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించకూడదని, గ్రామ అవసరాల నిమిత్తం మాత్రమే వినియోగించాలనే తీర్మానం చేసినట్లు వారు తెలిపారు. అయితే ఆ తీర్మానం జరిగిన మరుసటి రోజే వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మట్టిని తరలించడం అన్యాయమని విమర్శించారు. ఇటీవల పాత ఎస్సీ కాలనీ వాసులకు పునరావాసం కల్పిస్తామని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు హామీ ఇచ్చారని, భవిష్యత్తులో పునరావాస కాలనీలకు మట్టి అవసరమైతే ఎక్కడి నుంచి తెచ్చుకోవాలని వారు ప్రశ్నించారు. గ్రామానికి చెందిన మట్టిని ఇప్పుడే అమ్ముకుంటే రానున్న రోజుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన వేప చెట్లను కూడా ఇటీవల నరికి విక్రయించినట్లు ఆరోపించారు. దీనిపై ప్రశ్నించగా నా ఇష్టం, నేను అమ్ముకుంటాను అని సర్పంచ్ స్పందించినట్లు వార్డు సభ్యులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్‌గా ఎన్నుకుంటే, గ్రామానికి సంబంధించిన ఆస్తులను ఈ విధంగా అక్రమంగా అమ్ముకోవడం సరికాదని గ్రామస్థులు మండిపడ్డారు. ఈ విషయమై స్థానిక తహశీల్దార్‌కు, ఎస్ఐకి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా తహశీల్దార్, స్థానిక ఎస్ఐ, సంబంధిత అధికారులు స్పందించి గ్రామ సంపదను కాపాడాలని, అక్రమ మట్టి తరలింపు ,చెట్ల నరికివేతకు బాధ్యులైన సర్పంచ్ రామ్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్‌ను ప్రజావాణిలో ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్థులు, వార్డు సభ్యులు తెలిపారు.

## గెలుపుతో పొంగిపోవద్దు, ఓటమితో కుంగిపోవద్దు

**- ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**నేరడిగొండ, ప్రభాతవార్త:** గెలుపుతో పొంగిపోవద్దు, ఓటమితో కుంగిపోవద్దని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం బోథ్ మండలంలోని కౌట(బి) గ్రామంలో కీ.శే. గాంగేవార్ విశాల్ స్మారక తాలూకా స్థాయి కార్క్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి ఉత్సాహం నింపారు. అనంతరం విజేత జట్లకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి నెరడిగొండ క్రికెట్ క్లబ్‌కు, రెండో బహుమతి పొచ్చర జై భీమ్ జట్టుకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. గెలిచినవారు పొంగిపోవద్దని, ఓడినవారు కుంగిపోవద్దని సూచించారు. ఓటమి ఎదురైనప్పుడే గెలుపు విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వామి, ఉప సర్పంచ్ రమణ రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీలకు అండగా ఉంటా: అనిల్ జాదవ్

**నేరడిగొండ, జనవరి 18, ప్రభాతవార్త:** మైనార్టీలకు అండగా ఉంటానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఇచ్చొడ మండల కేంద్రంలోని ఇనముల్ హసన్ మదర్సా ప్రాంగణంలో జరగను న్న జల్సా కార్యక్రమ ఏర్పాట్లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం పరిశీలి ంచారు. కార్యక్రమ నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లపై నిర్వాహకులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఖతం ఏ ఖురాన్ పూర్తి చేసిన యువకులు అలీ హసన్, అలీ హసన్, మహమ్మద్ అథర్‌లను అనిల్ జాదవ్ అభినందిం చారు. వారి కృషిని ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవా లని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అనిల్ జాదవ్ మాట్లాడారు. మైనార్టీలకు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. మైనార్టీలకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా తన ఇంటి గేట్లు ఎప్పుడూ తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. మైనార్టీ వర్గాల అభివృద్ధి తన ప్రథమ కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలోనైనా గిరిజనుల కష్టాలు తీరేనా..?

(మొదటిపేజీ తరువాయి)



నిండుకుండలా ప్రవహిస్తున్న సుశ్మీర్ ఒర్రె(ఫైల్ ఫోటో)

ఊహించుకోవచ్చు. సుశ్మీర్ ఒర్రె ప్రతి సంవత్సరం గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఎనలేని కష్టాలను తెచ్చిపెడుతోంది. 2019 సంవత్సరంలో నిండు గర్భిణీస్త్రీ ఒర్రెను దాటలేక కన్నమ్మ కష్టాలను అనుభవించింది. ఈ ఒర్రె అమాయక గిరిజనుల పాలిట శాపంగా మారింది. వర్షాకాలం వచ్చిందంటే ఈ గిరిజన గ్రామాల ప్రజల బాధలు వర్ణనాతీతం. వర్షాకాలంలో సోమిని నుండి బెజ్జూర్ వరకు తారురోడ్డు లేక ఒర్రెలపై వంతెనలు కూడా లేకపోవడంతో అత్యవసర సేవా విభాగం అయినా 108 అంబులెన్సు కూడా రాలేని పరిస్థితి వుంది. ఈ రోడ్ల వెంబడి ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. 2020 ఆగస్టు నెలలో సైతం రాజేశ్వరి అనే ఒక గర్భిణీస్త్రీ ఆసుపత్రికి వెళ్లడానికి సుశ్మీర్ ఒర్రె మరియు అడవిలోని తీగల ఒర్రెలు నిండుగా ప్రవహిస్తుండడంతో ఇబ్బంది పడుతూ ఆటో ఎక్కి గూడెం మీదుగా కాగజనగర్ కు వెళ్ళింది. సోమిని నుండి బెజ్జూర్ మీదుగా కాగజ్ నగర్ కు వెళ్లాలంటే దాదాపు 64 కిలోమీటర్లు ఉంటుంది. కానీ సోమిని నుండి గూడెం మీదుగా కాగజ్ నగర్ కు వెళ్లాలంటే 85 కిలో మీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి ఉంటుంది. దూర భారాన్ని భరించి కష్టాలకు ఓర్చుకొని గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లాల్సి ఉంటుంది. ఈ సుదూర ప్రయాణంలో అత్యవసర పరిస్థితులు ఎదురైనట్లైతే ప్రాణాపాయం కూడా జరిగే అవకాశం లేకపోలేదు. గత ప్రభుత్వాల కాలంలో రోడ్లు, వంతెనలు మంజూరయ్యాయని కానీ అటవీశాఖ అనుమతుల కారణంగా పనులు ప్రారంభించలేకపోతున్నామని నాయకులు పలుమార్లు తెలియజేశారు. తాము ఎన్నికల సమయంలోనే నాయకులకు గుర్తుకు వస్తున్నామని, తర్వాత యధావిధిగా అవే సమస్యలు పునరావృతం అవుతున్నాయని తమకు ఇబ్బందులు తప్పడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఇది అధికారుల నిరక్ష్యమ్లా లేక నాయకుల పట్టింపు లేని తమకు తనకు అర్థం కావడం లేదని అనుకుంటున్నారు. తమ తాతలు, ముత్తాతలు ఇదే కష్టాన్ని అనుభవించారాని తాము కూడా అనుభవిస్తున్నామని తమ తరాలు మారినా తలరాతలు మాత్రం మారడం లేదని వాపోతున్నారు. ఈ ప్రజా ప్రభుత్వమైనా తమ కష్టాలను తీర్చుతుందేమోనని ఆశతో ఎదిరి చూస్తున్నారు.

భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 వసంతాలు పూర్తై 79వ సంవత్సరం గడుస్తున్నా నేటికి కూడా మండలంలోని గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం మరియు వాగులు, ఒర్రెలపై వంతెనలు పూర్తి కాలేదు. ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నామని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వాధినేతలు కనీస సౌకర్యాలకు కూడా నోచుకోని గిరిజన గ్రామాల వైపు దృష్టి సారించి తమకు కావలసిన రోడ్లు మరియు వంతెనలు నిర్మించి తమ బాధలను తీర్చాలని గిరిజన ప్రజలు కోరుకుంటున్నారు.

## సర్వ దేవతల మంగళహారతులు పుస్తకావిష్కరణ



**మంచిర్యాల, జనవరి 18, ప్రభాతవార్త** శ్రీ సరస్వతీ శిశు మందిరము ఓవర్ బ్రిడ్జి మంచిర్యాలలో దండనాయకుల వామన్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల చెన్నూర్ ప్రిన్సిపల్, శతావధాన షడానన, శతావధాన పూర్ణచంద్ర డాక్టర్ మారేపల్లి వెంకటరమణ పట్వర్ధన్ చేతుల మీదుగా సర్వ దేవతల మంగళ హారతులు పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథి యెర్రోజు విశ్వంభర శర్మ ,గౌరవ అతిథులు డాక్టర్ దాసరి శ్రీనాథ్ గౌడ్ ఆత్మీయ అతిథులుగా బోనగిరి రాజ రెడ్డి, పొనకంటి దక్షిణామూర్తి, డాక్టర్ దాసరి శ్రీనాథ్ గౌడ్, పుస్తకంపై చక్కని సమీక్షను నోముల చంద్రశేఖర్ గారు అందించారు. కృతికర్త యెర్రోజు వెంకటరాయ శర్మ దంపతులు, బంధువులు, కవులు, కవయిత్రులు, కళాకారులూ, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ పట్వర్ధన్ మాట్లాడుతూ సృష్టి స్థితి లయ కారకుడైన భగవంతున్ని ప్రసన్నం చేసుకో వడానికి, సత్వ రజో స్తమో గుణాలలో కొట్టుమిట్టాడుతూ జీవుడు అనేక సమస్యలతో సతమతమోతున్నపుడు జీవకోటికి భగవంతుడు తోడు నీడగా ఉండగలడని నైమిత్తిక కర్మలచే, దేవతార్చనచే, పూజలు వ్రతాలతో భగవంతుని అనగ్రహం పొందుతారని ఆకాంక్షించారు. మాయా సంసారాన్ని దాటుటకు భక్తియే ఏకైక మార్గమని ఆత్మ శుద్ధిగా పూజిస్తే దైవం సాక్షాత్కరించగలడని అన్నారు. రచయిత మనసా వాచ కర్మణ నిత్యం భగవంతుని సన్నిధిలో తరిస్తూ సర్వ భక్త జనులు శ్రేయస్సును కాంక్షిస్తూ సర్వ దేవతల మంగళహారతులను అందించడం జరిగిందని చెప్పారు. ఉభయ సంస్థల కార్యవర్గ సభ్యులు రచయితను ఘనంగా సన్మానించడం జరిగిందని, గొల్లపల్లి బ్రహ్మయ్యాచార్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిదిందని జిల్లా సాహితి సంరక్షణ సమితి సభ్యులు తెలిపారు.

## నూతన సర్పంచులు, ఉపసర్పంచులకు ఘన సన్మానం

**ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై 20 నుంచి కాంగ్రెస్ ఉద్యమం: ఆత్రం సుగుణ**



**జైనూర్, జనవరి 18, ప్రభాతవార్త:** జైనూర్, సిర్పూర్(యు) మండలాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులను జైనూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రజాసేవలో ముందుండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని నూతన ప్రజాప్రతినిధులకు సుగుణక్క సూచించారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి సుగుణక్క కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నెల 20 నుంచి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణను సుగుణక్క వివరించారు. ఉపాధి హామీ పథకం పేదల జీవనాధారమని, మహాత్మా గాంధీ పేరు తొలగించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి, కూలీల హక్కుల పరిరక్షణ కోసం పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాథోడ్ రమేష్, జైనూర్, సిర్పూర్‌యు మండలాల అధ్యక్షులు షేక్ ముఖీధ్, ఆత్రం గోవింద్ రావు, ఆత్రం జాలింషా, కుడిమెత యశ్వంత్, షేక్ రషీధ్, చిర్లే లక్ష్మణ్, జమీల్, పెందూర్ ప్రకాష్, వీణ బాయి, వివిధ గ్రామాల సర్పంచులు చందన్ షా, రాందాస్, గణపత్, అర్జున్, మనోహర్, ప్రతిభ, రాజేందర్, ఆత్రం అయ్యుబాయి తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

## ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ పట్టణం, జనవరి 18, ప్రభాతవార్త

నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. రేపటి నుంచి 23వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ ఉత్సవాలను నిర్వహిస్తున్నందున, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వేదిక, సంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల వేదిక, స్టాల్స్, మరుగుదొడ్లు, సెల్ఫీ పాయింట్స్, పార్కింగ్, చిన్నపిల్లల ఆట విడుపు ప్రదేశం, ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించారు. అధికారులకు ముఖ్యమైన సూచనలు చేశారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి హాజరయ్యే సందర్శకులకు, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సరిపడినన్ని కుర్చీలు, సరైన మరుగుదొడ్లు, పారిశుద్ధం, త్రాగునీరు, లైటింగ్ వంటి వసతులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వివరించారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సంస్కృతిక వారసత్వం ఉట్టిపడేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ



ఏర్పాట్ల పరిశీలనలో ఆర్డిఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్,పీఆర్టీయూ నాయకులు

## పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

కాగజ్‌నగర్ రూరల్, జనవరి 18, ప్రభాతవార్త :

ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ సోమవారం పీఆర్టీయూ తెలంగాణ వాల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చేస్తున్నామని, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచాలని నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తౌటం శ్యాంసుందర్, ముడిమడుగుల తిరుపతి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కటుకం మధుకర్, రాష్ట్ర కార్యదర్శి పార్వతి రాజేశ్వరరావు, సుధాకర్, రాజేష్, రవి, సుమిత్ర, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమా, జిల్లా కోశాధికారి చిలుకూరు రవీందర్, జిల్లా కార్యదర్శి వేణు, గజానంద్, వసరం, కాగజ్‌నగర్ మండల అధ్యక్షుడు బాండ్లపెల్లి స్వామి, కాగజ్‌నగర్ మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, సిర్పూర్ మండల అధ్యక్షుడు గడదాసు గోపి, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న బి.ఆర్.ఎస్ నాయకులు

## రామకృష్ణాపూర్‌లో బి.ఆర్.ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

రామకృష్ణాపూర్, జనవరి 18, ప్రభాతవార్త

క్యాత్తనపల్లి మున్సిపాలిటీ, రామకృష్ణాపూర్ పట్టణంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం బి.ఆర్.ఎస్ నాయకులు బి.ఆర్.ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రాజా రమేష్, కంభగోని సుదర్శన్ గౌడ్, రామిడి కుమార్, అలుగుల సత్తయ్య, పోగుల మల్లయ్య, రెవెల్లి ఓదెలు, జిలకర మహేష్, అనిల్ కుమార్, గడ్డం రాజు, సదానందం, మహేందర్ యూత్ నాయకులు, రామిడి లక్ష్మీకాంత్, గొనె రాజేందర్, రజియా, విజయ, రాజేశ్వరిలు పాల్గొన్నారు.

## మహిళలకు పిఎస్ఆర్ చీరల పంపిణీ

లక్షెట్టిపేట, జనవరి 18, ప్రభాతవార్త

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు లక్షెట్టిపేట మండలంలోని గుల్లకోట, సూరారం, అంకత్‌పల్లి, పోతపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో ఆడపడుచులందరికీ బతుకమ్మ చీరాలను మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల స్వరంచుల, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.





సన్మానిస్తున్న జేయిల్వో సుధాకర్

## యువకులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలి

### - ఆసిఫాబాద్ జేఎల్ఓ సుధాకం

తాండూర్, జనవరి 18, ప్రభాతవార్త :

యువకులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఆసిఫాబాద్ జైలు వార్డెన్ సుధాకర్ అన్నారు. గ్రూప్ త్రీ లో ఉద్యోగం సాధించిన తాండూర్ గ్రామానికి చెందిన ఎండి జాహిద్, అతడి తండ్రి దావూద్ ను ఆదివారం ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాన్ని విడిచి మంచి మార్గంలో నడవాలన్నారు. ప్రణాళిక బద్ధంగా చదువుకొని పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచి మంచి ఉద్యోగాన్ని సాధించి తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలన్నారు. పుట్టిన ఊరుకు, మండలానికి, జిల్లాకు పేరును తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో తాండూర్ ప్రాథమిక వ్యవసాయ సంఘం సీఈవో అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్-3లో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు ఘన సన్మానం

జన్నారం, జనవరి 18, ప్రభాతవార్త

ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్3 ఫలితాల్లో జన్నారం మండలం చెర్లపెల్లి గ్రామానికి చెందిన మర్రిపల్లి రాజ్ కుమార్ హైదరాబాద్ గ్రే హౌండ్స్ డిజిపి ప్రధాన కార్యాలయంలో ఉద్యోగం సాధించారు. అలాగే రేండ్లగూడ గ్రామానికి చెందిన జక్కుల అనిల్ కుమార్ హైదరాబాదులోని మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఉద్యోగం సాధించారు. వీరిద్దరిని ఆదివారం జన్నారంలో సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్, రాష్ట్ర సహాధ్యక్షులు మురుమడుగుల రమేష్ మరియు ఉపాధ్యాయులు గుండి నరహరి శర్మ వారిని శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రూప్3 సాధించిన అభ్యర్థులు మాట్లాడుతూ గ్రూప్-1 సాధించడమే మా లక్ష్యం అని తెలిపారు.

## విజేతలకు బహుమతులు అందచేత

జన్నారం, జనవరి 18, ప్రభాతవార్త

స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలో నిర్వహించన వాలీబాల్ పోటీలో మొదటి బహుమతి కిరణ్ (ధర్మారం) టీం రెండవ బహుమతి సంతోష్) టీం గెలుపుందిన జట్లకు మండల విద్య అధికారి విజయకుమార్. బహుమతులు అందజేశారు. సందర్భంగా ఎమ్ఈవో విజయకుమార్, పోటీలు నిర్వహించిన స్నేహ యూత్ అసోసియేషన్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు కట్టా రాజమోళి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజాపర్ అలీఖాన్, టౌన్ ప్రెసిడెంట్ దుమల్ల రమేష్ ఎస్సి సెల్ అధ్యక్షులు మామిడిపెల్లి ఇందయ్య. మార్కెట్ కమిటీ ఎక్స్ చైర్మన్ ముత్యం సతీష్, అంబేద్కర్ సంఘ మండల అధ్యక్షులు భరత్ కుమార్, ఎంపీపీ మచ్చ శంకరయ్య, ముత్యం రాజన్న,కంప సుధీర్, షాకీర్, స్నేహ అసోసియేషన్ సభ్యులు దుమల్ల ప్రవీణ్, రాజకుమార్, సుధాకర్ ,సురేష్, మల్క పవన్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల గృహాలకు గృహ జ్యోతి కరెంట్ కనెక్షన్

తాండూర్, జనవరి 18, ప్రభాతవార్త :

మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని 42 మంది గిరిజన ఇండ్లకు ఆదివారం గృహ జ్యోతి పథకం కింద కరెంటు కనెక్షన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వత రావు మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి ఆదేశాల మేరకు కనెక్షన్లను ఇవ్వడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పార్వత రావు, నాయకులు భగవంతురావు, మాణిక్ రావు, తిరుపతి, రాజం, తదితరులు పాల్గొన్నారు.



# నేడు జిల్లాలో మంత్రి జూపల్లి పర్యటన....

## రూ.257.27 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఆసిఫాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:

పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.257.27 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. అదేవిధంగా రూ.26 కోట్లతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 30 పడకల నుంచి 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయనున్న పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు అక్కడి నుంచి వాంకిడి మండలంలోని ఇందాని గ్రామంలో రూ.200 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు మంత్రి శంకుస్థాపన చేస్తారు. వాంకిడి కేజీబీవీలో రూ.67.50 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభిస్తారు. అనంతరం వాంకిడి కలాన్ జడ్పీహెచ్ఎస్‌లో రూ.2.30 కోట్లతో నిర్మించనున్న బాలుర వసతి గృహానికి శంకుస్థాపన చేస్తారు. ఏహెచ్ఎస్ (బాలికల)లో రూ.60 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను, రూ.1.56 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవనాన్ని, చిన్నుగూడ గ్రామంలో రూ.13.50 లక్షలతో నిర్మించిన గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. అలాగే, జైత్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి జూపల్లి పాల్గొంటారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రూ.26 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి మంత్రి భూమిపూజ చేస్తారు. అనంతరం ఆసిఫాబాద్ రోజ్ గార్డెన్‌లో నిర్వహించే ఏఎంసీ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరవుతారు.



బీఎస్ఎఫ్ జవాన్ గణేష్‌కు సన్మానిస్తున్న తోటి మిత్రులు

## బీఎస్ఎఫ్ జవాన్ గణేష్‌కు తోటి మిత్రుల సన్మానం

ఆదిలాబాద్ పట్టణం, ప్రభాతవార్త:

ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ జీడీ ఫలితాల్లో బీఎస్ఎఫ్ ఉద్యోగానికి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన పిప్పరి గణేష్ ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయనకు తోటి మిత్రులు పట్టణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్‌ను శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. చిన్న వయసులోనే బీఎస్ఎఫ్ ఉద్యోగం సాధించడంపై మిత్రులు గర్వం వ్యక్తం చేశారు. ముందుగా కేక్ కట్ చేసి పరస్పరం తినిపిస్తూ ఆనందం పంచుకున్నారు. అనంతరం పలువురు స్నేహితులు మాట్లాడుతూ గణేష్ విధుల్లో స్ఫూర్తిగా కొనసాగాలని సూచించారు. దేశ సేవలో తనవంతుగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో తన ప్రతిభను మరింతగా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగదీష్, శ్రీనివాస్, వెంకటేష్, అశోక్, పొచ్చన్న, చంద్రశేఖర్, ప్రశాంత్, రజినీకాంత్, శ్రీకాంత్, తిరుపతి, దేవిదాస్, భజరంగ్, సాయిరెడ్డి పాల్గొన్నారు.



రాష్ట్ర ఆధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్‌ను సన్మానిస్తున్న క్రీడాకారులు

## క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో బలరాం జాదవ్

నేరడిగొండ, జనవరి 18, ప్రభాతవార్త:

నేరడిగొండ మండలం ఆరేపల్లి గ్రామంలో వారం రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్‌కు చేరుకున్న జట్లను బలరాం జాదవ్ అభినందించారు. టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు టాస్ వేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం బలరాం జాదవ్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువ క్రీడాకారులను ప్రోత్సహించవచ్చని అన్నారు. నైపుణ్యం గల క్రీడాకారులను వెలికితీయడంలో ఇలాంటి టోర్నమెంట్‌లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడలతో పాటు యువత అన్ని రంగాలలో ముందుండాలని కోరారు.

## అటవీ సంరక్షణలో యువత భాగస్వామ్యం అవసరం

చింతలమనేపల్లి, జనవరి 18, ప్రభాతవార్త :

అడవుల రక్షణ మరియు వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,యువత చురుగ్గా పాల్గొనాలని కాగజ్‌నగర్ అటవీ డివిజనల్ అధికారి అప్పయ్య అన్నారు. ఆదివారం ఆయన కర్జవెల్లి రేంజ్ పరిధిలోని పలు అటవీ ప్రాంతాలను సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి పర్యటించిన ఆయన, దిందా మరియు బండేపల్లి బీట్లలో అటవీ శాఖ ఆధీనంలో ఉన్న భూములను పరిశీలించారు. అడవుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన సోలార్ పి.టి, సి.పి.టి పనుల నాణ్యతను తనిఖీ చేశారు. అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.పర్యటనలో భాగంగా కేతిని గ్రామ యువతతో ఎఫ్.డి.ఓ ముచ్చటించారు. వారిని క్రీడల వైపు ప్రోత్సహించేందుకు అటవీ శాఖ తరపున వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అడవుల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడమే కాకుండా, అటవీ అభివృద్ధిలో యువత తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కర్జవెల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుభాష్, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



వాలీబాల్ కిట్ అందజేస్తున్న అటవీ డివిజనల్ అధికారి అప్పయ్య



శ్రీదేవిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కిక్‌బాక్సింగ్ ఛాంపియన్ శ్రీదేవికి ఘన సన్మానం

తిర్యాని, జనవరి 18, ప్రభాతవార్త

మారుమూల ప్రాంతమైన తిర్యాని మండలంలోని ఇర్కపల్లి గ్రామానికి చెందిన కుడ్మేత శ్రీదేవి జాతీయ స్థాయిలో కిక్‌బాక్సింగ్‌లో ఎనిమిది సార్లు గోల్డ్ మెడల్స్ సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆదివారం మండల బీఆర్ఎస్ పార్టి అధ్యక్షుడు హన్మండ్ల జగదీష్, పార్టీ నాయకులు శ్రీదేవితో పాటు ఆమే తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.మారుమూల మండలంలో జన్మించి జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడం అభినందనీయమని వారు కొనియాడారు. యువత శ్రీదేవిని ఆదర్శంగా తీసుకుని క్రీడలతో పాటు ఇతర రంగాల్లోనూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అత్రం చంద్రశేఖర్, గోయగాం సర్పంచ్ టేకం బీము, మాజీ పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, నాయకులు ముత్యం రాజయ్య, బుర్ర మధుకర్, పొలస రమేష్, టెంట్ శ్రీనివాస్, తోట లచ్చన్న, ముత్యం బుచ్చన్న, కిలిశెట్టి శంకర్, విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మేరగూడ రోడ్డు మరమ్మతులకు శ్రీకారం

పెంచికల్ పేట్, జనవరి 18, ప్రభాతవార్త :

మండలంలోని ఎల్లూర్ గ్రామం నుంచి గొంతెమ్మ తల్లి ఆలయం, మేరగూడ వరకు చేపట్టనున్న రోడ్డు మరమ్మత్తు పనులను సర్పంచ్ చప్పిడి రవీందర్ ఆదివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్డీఆర్ కింద మంజూరు అయినా నిధులతో పనులను చేపడుతున్నామన్నారు. గ్రామ అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లూర్ మాజీ సర్పంచ్ కుకిడే రాజేశ్వర్, అరె సంఘం మోర్చా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ రవీందర్

## విద్యా వెలుగు గ్రామ భవిష్యత్తుకు బాట



సారంగాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:

మండలంలోని కంకట గ్రామంలో ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగుల ఆధ్వర్యంలో గ్రామ పిల్లలు, తల్లిదండ్రులతో కలిపి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సంక్రాంతి సెలవులలో గ్రామానికి వచ్చిన విద్యార్థులు, గ్రామ విద్యార్థులు, అందరి తల్లిదండ్రులతో కలిపి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాహెబ్ రావు మాట్లాడుతూ విద్య మనిషి భవిష్యత్తుకు వెలుగు అని ఆ వెలుగుతో గ్రామాభివృద్ధికి బాటలు వేస్తుందని, తమ గ్రామ పేరు ప్రఖ్యాతలు నలుమూలల చాటి చెప్పాలని అన్నారు. తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలను నిలుపుతుంది అని విద్య తమ భవిష్యత్తుకు వెలుగు అని తెలిపారు. పండుగ వేళలు నిర్వహించిన పోటీలలో బహుమతులు ప్రధానం చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ కుటుంబంలో ముగ్గురూ ప్రభుత్వ ఉద్యోగులే

**జన్నారం, జనవరి 18, ప్రభాతవార్త**

జన్నారం మండలం బాదంపల్లి గ్రామానికి చెందిన జాడి బానయ్య లక్ష్మి దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. వీరు ముగ్గురూ ప్రభుత్వ ఉద్యోగులు కావడం విశేషం. ఈ దంపతుల చిన్న కుమారుడు జాడి రాకేష్ ఇటీవలే వెలువడిన గ్రూప్ 3 ఫలితాలలో హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిభాపూలే గురుకులాల హెడ్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించాడు. కానీ ఇదివరకె వీరి ఇద్దరు కూతుళ్లలో పెద్ద అమ్మాయి జాడి జ్యోతి గ్రూప్ 2లో ఎంపివోగా ఎంపికై నిర్మల్ జిల్లాలోని సోన్ మండలంలో విధులు నిర్వహిస్తున్నారు. రెండవ అమ్మాయి జాడి జ్యోత్న గ్రూప్ 4 లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించి ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది నిర్మల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. ఇలా ఒకే కుటుంబం నుండి ముగ్గురు పిల్లలు ఉద్యోగం సాధించడంతో వారి కుటుంబం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గ్రామస్తులు ఆ దంపతులకు అభినందలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు.

# బిజెపి కృషి ఫలితంగానే ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు మంజూరు

**మంచిర్యాల, జనవరి 18, ప్రభాతవార్త**



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై, ప్రెస్ క్లబ్ సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

బిజెపి కృషి ఫలితంగానే మంచిర్యాల పట్టణంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ అన్నారు. ఆదివారం బీజేపీ మంచిర్యాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ మంచిర్యాల టూ టౌన్‌లో ఉంటున్న దాదాపు 70 వేల మంది ప్రజలు గత 60 సంవత్సరాలుగా రైల్వే లైన్ కారణంగా నరకయాతన అనుభవిస్తున్నారు టూ టౌన్ ప్రజల్ని ఓటర్లుగానే గుర్తించారు. గత కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల నాయకులు. కానీ బీజేపీ రాష్ట్రఉపాధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్ చలవతో వారెన్నో సార్లు రైల్వే జీఎంని ఢిల్లీలో రైల్వే మినిస్టర్‌ని కలిసి ప్రజల సమస్యల్ని విన్నపించడం జరిగింది అన్నారు. అందుకుగాను కేంద్ర ప్రభుత్వం మంచిర్యాలకి ఫుట్ ఓవర్ బ్రిడ్జి సాంక్షన్ చేయడం జరిగింది. దీనికిగాను 30 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. ఇంకా రఘునాథ్ చలవతో అండర్ బ్రిడ్జి, వందే భారత ఎక్స్‌ప్రెస్‌లు కూడా అందుబాటులోకి వచ్చాయి. వందే భారత ఎక్స్‌ప్రెస్ మంచిర్యాలలో ఆపు ఇవ్వడం భారతీయ



బోన్లను పరిశీలిస్తున్న సర్పంచ్ కరిపే రవళివిలాస్

## కోతుల పట్టివేత కోసం బోన్ల ఏర్పాటు

**సారంగాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:**

మండలంలోని జామ్ గ్రామంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కోతులను పట్టుకునేందుకు సర్పంచ్ కరిపే రవళి విలాస్ ఆధ్వర్యంలో ఆదివారం బోన్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరిపే రవళి విలాస్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కోతుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించెందుకోసం ఈ బోన్‌లను ఏర్పాటు చేసినాట్లు తెలిపారు. ఈ బోనులో పడిన కోతులను తీసుకువెళ్లి అడవి ప్రాంతంలో విడిచిపెట్టడం జరుగుతుందన్నారు. తాను సర్పంచ్‌గా గెలిచినా నెల రోజుల వ్యవధిలోనే తమ సమస్యను గుర్తించి కోతుల పట్టివేత కోసం సర్పంచ్ కరిపే రవళి విలాస్ తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు తిరుమలచారి, బిజెపి నాయకులు ఆడెపు మహేందర్, చెన్న రాజేశ్వర్, తుల మహేందర్, దాసరి కృష్ణ, నవీన్, శ్రీగాదె గోవర్ధన్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

**హాజీపూర్, జనవరి 18, ప్రభాతవార్త**

హాజీపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఎస్సై కిరణ్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం హాజీపూర్‌లో జరగగా, ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో, ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడంలో ప్రెస్ క్లబ్‌లు ముఖ్యమైన వేదికలుగా నిలుస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. హాజీపూర్ ప్రెస్ క్లబ్ గ్రామీణ ప్రాంతాల్లో మీడియా ఉనికిని చాటుతూ, జర్నలిస్టుల హక్కులు, భద్రత, ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తోందని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. సమాజహిత కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం, ప్రజలకు అవగాహన కల్పించడం ప్రెస్ క్లబ్ ప్రధాన లక్ష్యమని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అత్తె సాగర్, అధ్యక్షులు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ ఎన్నికల బరిలో జనసేన

### ఉమ్మడి జిల్లా కొఆర్డినేటర్ మంతెన సంపత్

**రామకృష్ణాపూర్, ప్రభాతవార్త**



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఉమ్మడి ఆదిలాబాద్ కొఆర్డినేటర్ మంథని సంపత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని తిలక్ నగర్ ఆంధ్ర బ్యాంక్ ప్రక్కన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో, జనసేన పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు.సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతంలో జనసేన పార్టీకి ప్రజల్లోఎంతో ఆదరణ ఉందన్నారు. జన సైనికులకు టికెట్లు ఇచ్చేందుకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలోసన్నద్ధమవుతున్నట్లు సంపత్ కుమార్ వెల్లడించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డుల్లో పోటీ చేసేందుకే పార్టీ అధిష్టానం తగు నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు. మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా పార్టీ అధిష్టానం ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు. జన సైనికులకు టికెట్లు ఇచ్చే విషయంలో వ్యూహరచన చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల్లో తమ పార్టీ యువతకు, మహిళలకు తగు ప్రాధాన్యతని ఇస్తుందని పేర్కొన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ 22 వార్డుల్లో జనసైనికులు పోటీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 మున్సిపల్ వార్డు స్థానాలను జనసేన పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. జన సైనికులను రాజకీయ నాయకులుగా చేసేందుకు తమకు అవకాశం వచ్చిందని సంపత్ కుమార్ వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ బలాన్ని నిరూపిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జనసేనరాష్ట్ర యూత్ అడ హక్ కమిటి సభ్యుడు మాయ రమేష్, విద్యార్థి విభాగం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆవుల సాగర్, పిట్టల సుధాకర్, క్యాతనపల్లి నాయకులు ఆర్షణ పల్లి చరణ్ కుమార్, వాసలా అజయ్ కుమార్, మనక రాకేష్, వెంగల శ్రీనివాస్, బోయిని జగదేశ్వర్,మేకల పవన్ కళ్యాణ్, రమేష్, పవన్, వరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఘనస్వాగతం

**నేరడిగొండ, జనవరి 18, ప్రభాతవార్త:**

నెరడిగొండ మండలంలోని గౌలిగూడ గ్రామం పండుగ వాతావరణాన్ని తలపించింది. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గ్రామాన్ని సందర్శించడంతో గ్రామస్తులు ఉత్సాహంగా స్వాగతం పలికారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆదివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గౌలిగూడకు చేరుకున్నారు. గ్రామమంతా ఏకతాటిపై నిలిచి డప్పులు, స్టెప్పులతో ఊరేగింపు నిర్వహించారు. పూల వర్షం కురిపిస్తూ గజమాల వేసి ఘన స్వాగతం తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ యువత మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అనిల్ అన్నకు మద్దతుగా నిలుస్తామని స్పష్టం చేశారు. గౌలిగూడ ప్రజల ఆశలు నెరవేర్చే నాయకుడిగా ఆయనపై విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గౌలిగూడ గ్రామంలో పాకిల గుడిసెలు లేకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు బాధ్యత వహిస్తానని ప్రకటించారు. గ్రామానికి తొలిసారిగా రూ. 1 కోటి 50 లక్షల నిధులతో బీటీ రోడ్డు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను స్వాగతం పలుకుతున్న చిన్నారులు, గ్రామస్తులు

## ఘనంగా ప్రారంభమైన ఎస్‌ఎస్‌ఎంబి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**మంచిర్యాల, జనవరి 18, ప్రభాతవార్త**



మంచిర్యాల పట్టణంలో కాలేజీ రోడ్‌లో గల శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆవరణలో ఆదివారం ఎస్‌ఎస్‌ఎంబి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మొదలవగా, ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవరణలో ప్రతి సంక్రాంతి పండగ సందర్భంగా బాడ్మంటన్ పోటీలు నిర్వహిస్తునమ్మన్నారు. బాడ్మంటన్ సీనియర్ ప్లేయర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ క్రీడాలతో మనసు,ఆరోగ్యం మె రుగుపడుతుందన్నారు. బాడ్మంటన్ కోచ్ కిరిని శ్రీనివాస్ మాట్లాడుతూ యువత క్రీడాల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. సీనియర్ ప్లేయర్ పెట్టాం మల్లేష్ మాట్లాడుతూ బాడ్మంటన్ అటతో శరీరం దృడం కావడంతో, ఉల్లాసంగా ఉంటారన్నారు. ఏడు టీంలు టోర్నమెంట్‌లో పాల్గొనగ, విజేతలుగా కత్తేర్ల తిరుపతి,వెంకటేష్ నిలిచారు. రన్నర్లుగా పెట్టాం మల్లేష్, తాళ్లపెల్లి మహేందర్ నిలిచారు. బెస్ట్ ప్లేయర్లుగా జక్కుల సురేష్, శేఖర్‌లు నిలిచారు. ఈ కార్యక్రమంలో రావుల నగేష్, మైలాగాని శ్రీనివాస్, రాజు, కల్లెపు గాలయ్య, భోగం వెంకటేష్, రాపోలు సాగర్, సతీష్ చారి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.